క్లుప్తంగా

పౌష్టికాహారం తీసుకోవాలి

నిజాంసాగర్ : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి సూచించారు. గురువారం మహమ్మద్‌నగర్ మండలంలోని నర్వ గ్రామ అంగన్‌వాడి కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. అంగన్‌వాడీ టీచర్ కమల ఉన్నారు.

'మోగిన నగారా' సీడీ ఆవిష్కరణ



కామారెడ్డి అర్బన్ : తెలంగాణ రచయితల వేదిక సమన్వయకర్త, కవి, రచయిత యెనిశెట్టి గంగప్రసాద్ రచన, నిర్మాణంలో విడుదలైన 'మోగిన నగారా' ఓటరు చైతన్య గీతాలు ఆడియో సీడీని గురువారం రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ ఎం రాజన్న ఆవిష్కరించారు. సింగర్స్ సంధ్య, గాడి మంజుల, తెరవే జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్, అల్లి మోహన్‌రాజ్ పాల్గొన్నారు.

26న 'ఉషా పవనాలు'..

కామారెడ్డి అర్బన్: కాశీకి చెందిన రచయిత్రి ఉషాబాల పవన్‌కుమార్ రాసిన 'ఉషా పవనాలు' పుస్తకాన్ని ఈనెల 26న చండీమంత్రాలయం హ్రియానంద ఆశ్రమ పీఠాధీపతి శ్రీనిత్యముక్త హ్రియానందస్వామి ఆవిష్కరించనున్నట్లు ఆశ్రమ ప్రతినిధి గౌరిశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి డివిజన్‌లోని పూర్వ అనియత విద్యా పర్యవేక్షకులు, బోధకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కొనసాగుతున్న క్రషింగ్

సదాశివనగర్ : మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ కొనసాగుతోంది. బుధవారం నాటికి 10,512 టన్నుల క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్‌రావు తెలిపారు.

ఇంటింటా ప్రచార హోరు



నిజాంసాగర్/మద్నూర్/పిట్లం: ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం చేస్తున్నారు. మహమ్మద్ నగర్, నిజాంసాగర్, పిట్లం, పెద్దకొడప్‌గల్, జుక్కల్, బిచ్కుంద, మద్నూర్ మండలాల్లో బీఆర్‌ఎస్ నాయకులు గడపగడపకు తిరుగుతూ గురువారం ప్రచారం చేశారు. హన్మంత్ సింధేను గెలిపించాలని కోరారు.

తిర్మలాపూర్‌లో..



బాన్సువాడ రూరల్: మండలంలోని తిర్మలాపూర్‌లో గురువారం ఎంపీపీ నీరజా వెంకట్రాంరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు రమేష్‌రెడ్డి పటేల్‌తో కలిసి ప్రచారం చేపట్టారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జాజాలకు మద్దతుగా..



తాడ్వాయి/ఎల్లారెడ్డి: తాడ్వాయి, ఎల్లారెడ్డి మండలాల్లో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్‌కు ఓటేసి సురేందర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు.

కాంగ్రెస్ నాయకులు..



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండలంలోని గ్రామాల్లో రేవంత్‌రెడ్డి తరఫున కాంగ్రెస్ నాయకులు గురువారం ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలను ఇంటింటా వివరించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు.

కాటిపల్లిని గెలిపించాలని..



బీబీపేట: కామారెడ్డి బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి బీజేపీ జెండా ఎగురవేస్తామని నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- ప్రజాసేవకే నా జీవితం అంకితం
- కాంగ్రెస్ అభ్యర్థి మదన్‌మోహన్‌రావు

లింగంపేట : ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ అభ్యర్థి మదన్‌మోహన్‌రావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన మండలంలోని ముంబోజీపేట, ముంబోజీపేటతండా, కంచుమల్ తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. ప్రజా సేవే లక్ష్యంగా తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. ఇప్పటి వరకు పాలించిన నాయకులు ఏ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించలేకపోయారన్నారు. కాంగ్రెస పార్టీ అధికారంలోకి రాగానే రోడ్లు, మురికి కాల్వలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు, సాగు, తాగునీరు, అందించి అభివృద్ధి చేస్తామన్నారు. పోడు భూములకు పట్టాలు ఇప్పిస్తామన్నారు. రాష్ట్రంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం వెనకబడి ఉందన్నారు. దీనికి గత ఎమ్మెల్యేనే కారణమని ఆరోపించారు. తాను కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవ చేశానని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసీ తనను గెలిపించాలని కోరారు.

బీఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే మోదీకి వేసినట్లే..

ఎల్లారెడ్డి : బీఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే మోదీకి వేసినట్లేనని కాంగ్రెస్ అభ్యర్థి మదన్‌మోహన్‌రావు అన్నారు. గురువారం ఎల్లారెడ్డిలో నిర్వహించిన మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం ఆయన మాట్లాడారు. మైనారిటీల సంక్షేమానికి కృషి చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి బీఆర్ఎస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలన్నారు. తాము గెలిస్తే ఉర్దూ మీడియం టీచర్ల భర్తీకి ప్రత్యేకంగా డీఎస్సీ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆరీఫ్, శేకావత్, గయాజుద్దీన్ పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న మదన్‌మోహన్‌రావు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

లింగంపేట : కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ అభ్యర్థి మదన్‌మోహన్‌రావు సోదరి శోభ అన్నారు. గురువారం మండలంలోని సురాయిపల్లి, సురాయిపల్లితండా తదితర గ్రామాల్లో ఆమె ప్రచారం చేశారు. తెలంగాణ ప్రజలను కేసీఆర్ మోసం చేశారన్నారు. ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారన్నారు. ఎల్లారెడ్డిలో మదన్‌మోహన్‌రావు గెలుపు ఖాయమైందన్నారు. నాయకులు రఫీయోద్దీన్, జొన్నల రాజు, అఫ్రోజ్ ఉన్నారు.



సురాయిపల్లిలో ప్రచారం చేస్తున్న శోభ



కాంగ్రెస్‌లో చేరుతున్న తాండూర్ సొసైటీ చైర్మన్

పార్టీలో చేరికలు

నాగిరెడ్డిపేట : మండలంలోని తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, లింగంపల్లికలాన్, నాగిరెడ్డిపేట గ్రామాలకు చెందిన పలువురు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి లింగంపేట మండలం కంచుమల్ కొండాపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మదన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. లింగంపల్లి, నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వీరిని నాయకులు విఠల్‌రెడ్డి, బోయిని విఠల్, రాంచందర్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.

రాజంపేట : మండలంలోని ఆర్గొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు కంది శివరాములు గురువారం మదన్‌మోహన్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతో పాటు పాలక వర్గ సభ్యులు బుట్ట రాజు, బండారి సాయిలు, దర్శనం సాయిలు, పులి రాజవ్వ, లంబాడి మాలీ బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం



మద్నూర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సింధే



బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులతో సింధే

- జుక్కల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి హన్మంత్‌సింధే

నిజాంసాగర్ : రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమని జుక్కల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే హన్మంత్‌సింధే అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. గురువారం మండలంలోని ఆరేడ్ పంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు సింధే సమక్షంలో పార్టీలో చేరారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు చెప్పారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా సుపరిపాలన అందిస్తున్న బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు దుర్గారెడ్డి, మనోహర్, రమేష్‌గౌడ్, నారాయణ, మోహన్‌రెడ్డి, సత్యనారాయణ, రమేష్‌కుమార్, శ్రీనివాస్, వెంకటేశం, బాలయ్య, సాయిలు ఉన్నారు.

అభివృద్ధి చేయడమే నా కర్తవ్యం

మద్నూర్ : అభివృద్ధి చేయడమే నా కర్తవ్యమని, పదిహేనేళ్లుగా మీ ముందు సేవ చేసుకుంటూ ఉన్నానని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే హన్మంత్‌సింధే పేర్కొన్నారు. మండలంలోని చిన్న ఎక్లార, కోడిచిర, మద్నూర్‌లో గురువారం ఆయన ప్రచారం చేశారు. తాను ఇక్కడే పుట్టానని, ఇక్కడే చదువుకున్నానని గత పదిహేనేళ్లుగా మీ ముందు ఉండి సేవ చేస్తున్నానని సింధే చెప్పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, మరోసారి అవకాశం ఇస్తే మిగిలిపోయిన పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. పోరాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేయడంతో దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఇతర ప్రాంతాల వారని, తాను మాత్రం ఇక్కడి మనిషినని కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. సర్పంచ్ సురేష్, నాయకులు విజయ్, హన్మండ్లు, ప్రసాద్, రమేశ్ తదితరులున్నారు.

పిట్లం : పిట్లంలోని బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సింధే సమక్షంలో మండలంలోని చిన్నకొడప్‌గల్ గ్రామానికి చెందిన ఇతర పార్టీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. సహకార సంఘం చైర్మన్ నారాయణరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

అవినీతిపరులను ఓడించండి



కాచాపూర్‌లో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణారెడ్డి

- కామారెడ్డి బీజేపీ అభ్యర్థి వెంకటరమణారెడ్డి

భిక్కనూరు : అవినీతిపరులను ఓడించి నీతివంతమైన పాలనకు పట్టం కట్టాలని కామారెడ్డి బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణారెడ్డి కోరారు. గురువారం ఆయన మండలంలోని కాచాపూర్, అయ్యవారిపల్లి, పెద్దమల్లారెడ్డి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిన బీఆర్‌ఎస్ పాలనలను అంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కై, తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, వారి మాటలను నమ్మవద్దన్నారు. తాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తున్నానని, తనను గెలిపిస్తే నిజాయితీగా పనిచేసి ప్రజల కష్టాలు తీరుస్తానని హామీ ఇచ్చారు. రమేశ్‌రెడ్డి, గణేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అనిల్, సిద్దు, నర్సింలు, రాజేందర్, ఏక్‌నాథ్, బాల్‌లింగం పాల్గొన్నారు.

ఎంఎస్‌ఎన్ ఫ్యాక్టరీపై చర్యలు తీసుకుంటా

తాను గెలిచిన తర్వాత కాలుష్యాన్ని వెదజల్లుతున్న ఎంఎస్‌ఎన్ ఫ్యాక్టరీపై చర్యలు తీసుకుంటానని వెంకటరమణారెడ్డి చెప్పారు. ఆయన కాచాపూర్‌లో మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలిచిన వెంటనే అన్ని గ్రామాల ప్రజలతో జేఏసీని ఏర్పాటు చేసి ఎంఎస్ఎన్ విడుదల చేస్తున్న కాలుష్యం నివారణకు ఫ్యాక్టరీ యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొస్తానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఓటమి భయంతో అసత్య ప్రచారాలు

కామారెడ్డి టౌన్ : ఓటమి భయంతోనే రెండు ప్రధాన పార్టీలు తనపై అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని బీజేపీ అభ్యర్థి వెంకటరమణారెడ్డి అన్నారు. కామారెడ్డిలో ఇద్దరు సీఎం అభ్యర్థులు ఓడిపోతారని భావించి, ప్రజాస్వామ్య చట్టబద్ధమైన ఎన్నికల్లో తనను ఎదుర్కోలేక ఇలా అసత్యపు వీడియోలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉందని కామారెడ్డిలో బీజేపీ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

దోశ వేసి.. ఓటు అడిగి..



కామారెడ్డి రూరల్ : గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ పున్న రాజేశ్వర్ 34వ వార్డు పరిధిలోని దేవునిపల్లిలోని ఓ హోటల్‌లో దోశలు వేసి ఓట్లు అభ్యర్థించారు. కామారెడ్డి మరింత అభివృద్ధి చెందడానికి కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు. ఉరుదొండ వనిత, సుగుణ, బండారి నర్సారెడ్డి, బండారి రాంరెడ్డి షానూర్, గంగుల నర్సారెడ్డి, పోలీస్ కృష్ణాజీరావు, నిట్టు వెంకట్‌రావు, ఉరుదొండ ప్రవీణ్, నాగల్ల రాజేందర్ ఉన్నారు.

అభివృద్ధి కోసం కేసీఆర్‌ను గెలిపించాలి



కామారెడ్డి టౌన్ : కామారెడ్డి ప్రాంత అభివృద్ధి కోసం కేసీఆర్‌ను గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి కోరారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు పాత రాజంపేటలో ఆమె ప్రచారం చేశారు. విలీన గ్రామాల్లో వసతుల కల్పన జరగాలంటే బీఆర్‌ఎస్‌కు అధికారం ఇవ్వాలన్నారు. కౌన్సిలర్ ఆకుల రూప పాల్గొన్నారు.

ధర్మానికి, అధర్మానికి మధ్య ఎన్నిక



ఉత్తునూర్‌లో మాట్లాడుతున్న సురేందర్



యాచారంలో..

- మోసపోయి గోస పడకుండ్రి
- ఎల్లారెడ్డి బీఆర్‌ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్

సదాశివనగర్: ఈ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్నాయని ఎల్లారెడ్డి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. గురువారం మండలంలోని యాచారం, వజ్జపల్లి తండా, ఉత్తునూర్, వజ్జపల్లి, తిమ్మోజీవాడి, తుక్కోజీవాడి, భూంపల్లి, లింగంపల్లి, జనగాం, మోడెగాం, పద్మాజీవాడి, కల్వరాల్, దగ్గి, మల్లుపేట్, ధర్మారావ్‌పేట్, అమర్లబండ గ్రామాల్లో ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలనుద్దేశించి జాజాల మాట్లాడారు. మోసపోయి కాంగ్రెస్‌కు ఓటేస్తే గోసపడక తప్పదన్నారు. అలాగే కరెంట్ కష్టాలు కూడా తీవ్రంగా ఉంటాయన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావన్నారు. నియోజకవర్గంలో ఎన్నడు జరగని అభివృద్ధి కేవలం ఐదేళ్లలో చేసి చూపించానన్నారు. మహిళలకు లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, కొత్త మేనిఫెస్టో పేదలకు లబ్ధి చేకూరే విధంగా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో రెండోసారి గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తానన్నారు. ప్రజల బాగోగులు పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఇప్పుడు మీ ముందుకు కొత్త వేషాలతో వస్తున్నారన్నారు. ఒట్లు వేయించుకుని ఓట్లడిగే కాంగ్రెస్‌ను నమ్మవద్దన్నారు. మాజీ మంత్రి నేరేళ్ల ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ గౌడ్, ఎంపీపీ గైని అనసూయ, జెడ్పీటీసీ కమిలి నర్సింలు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, రైతుబంధు మండలాధ్యక్షుడు భూంరెడ్డి, సురేందర్ నాయక్, శంకర్ నాయక్, దొడ్లె రవి, శ్రీకాంత్‌రావు పాల్గొన్నారు.

దొరల పాలనను అంతం చేద్దాం

- ఎల్లారెడ్డి బీజేపీ అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

రామారెడ్డి : దొరల పాలనను అంతం చేయడానికి బీజేపీకి ఓటు వేయాలని ఆ పార్టీ ఎల్లారెడ్డి అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని ఉప్పల్‌వాయి, గిద్ద, గోకుల్‌తండా, పోసానిపేట, మోషంపూర్ గ్రామాల్లో ప్రచారం చేశారు. ఎల్లారెడ్డిలో మదన్‌మోహన్‌రావుకు ఓటేస్తే బీఆర్‌ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తనకు అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ టికెట్ ఇచ్చి ఆదరించిందన్నారు. తనను గెలిపిస్తే ఎకరం పొలం ఉన్న రైతులకు రెండు సంచల యూరియా ఇస్తానన్నారు. ప్రతి వ్యక్తికి బీమా చేయిస్తామన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు ప్రసాద్, కృష్ణయాదవ్, భూమాగౌడ్, వెంకట్‌గౌడ్, గాండ్ల రాజయ్య, కాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్‌వాయిలో మాట్లాడుతున్న సుభాష్‌రెడ్డి

పూల వ్యాపారుల ఆందోళన



కామారెడ్డి టౌన్ : కామారెడ్డిలోని నిజాంసాగర్ చౌరస్తాలో గల ఓ సూపర్ మార్కెట్ ఎదుట పట్టణానికి చెందిన పూల వ్యాపారులు గురువారం ఆందోళన చేశారు. తక్కువ ధరలకు పూలను విక్రయించడంతో తమ వ్యాపారాలు దెబ్బతిన్నాయంటూ ఆందోళనలకు దిగారు. బయట ఫర్నిచర్‌ను కింద పడేశారు. వారిని పోలీసులు శాంతిపజేశారు. తాము తక్కువ లాభాలతో పూలను విక్రయిస్తున్నామని, వ్యాపారులకు ఎలాంటి నష్టం కలిగించడం లేదని సూపర్‌మార్కెట్ యజమాని తెలిపారు. ఫర్నిచర్ కింద పడేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోచారంను విమర్శిస్తే గుణపాఠం తప్పదు

- డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి

బాన్సువాడ : నిరంతరం ప్రజా సేవకై పరితపించే ప్రజల మనిషి బీఆర్‌ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని విమర్శిస్తే ప్రజలు తరిమికొడతారని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి అన్నారు. బాన్సువాడలో తన నివాసంలో గురువారం ఆయ న విలేకరులతో మాట్లాడారు. నస్రుల్లాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రవీందర్‌రెడ్డిని ఎల్లారెడ్డిలో ప్రజలు తిరస్కరిస్తే బాన్సువాడకు వచ్చారని ఎద్దేవా చేశారు. రవీందర్‌రెడ్డి తన సొంత గ్రామంలో దళితుల భూములను కబ్జా చేసి, వారిపైనే అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. దళితుల భూములను కబ్జా చేసినట్లు నిరుపించాలని ఏనుగు అంటున్నారని, ఆయన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని చెప్పారు. పచ్చి దుస్తువులతో తిమ్మాపూర్ వేంకటేశ్వర ఆలయం గుడికి రావాలని సవాల్ చేశారు. మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, ఎజాస్, పాత బాలకృష్ణ, గోపాల్ రెడ్డి, గురువినయ్, శ్రీధర్, జుబేర్, కనుకుట్ల రాజు, లింగం, కిరణ్, శ్రీనివాస్ ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

నస్రుల్లాబాద్, వర్ని మండలాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు గురువారం బాన్సువాడలో భాస్కర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. నస్రుల్లాబాద్ మండలం దుర్కికి చెందిన బీఎస్పీ కో ఆర్డినేటర్ హరిప్రసాద్, వర్నికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు శ్రీనివాస్, కల్లూర్ శంకర్, జీవన్, వినీత్, సతీష్, సలీం, హమీద్, అవాస్, ముబీన్, షాదుల్, అక్రమ్ పార్టీలో చేరారు.



మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి

పగటి వేషగాళ్లను ప్రజలు నమ్మరు

బాన్సువాడ రూరల్: ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే పగటి వేషగాళ్లను ప్రజలు నమ్మరని, ప్రజాసేవ చేసే శ్రీనివాస్‌రెడ్డినే మరోసారి గెలిపిస్తారని డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన ఇబ్రాహింపేట్‌లో ప్రచారం చేశారు. ఎల్లారెడ్డి, నిజామాబాద్ అర్బన్‌లో అభివృద్ధి చేయకపోవడంతోనే రవీందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణలను అక్కడి ప్రజలు ఓడించారన్నారు. మోహన్‌నాయక్, రాజేశ్వర్‌గౌడ్, మాలెపు నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, సాయిరెడ్డి, రాజిరెడ్డి, పండరి, సాయిలుయాదవ్, రమేష్ పాల్గొన్నారు.

వైభవంగా ఆకాశ దీపోత్సవం



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి శివారులోని ఇల్చిపూర్ సరస్వతి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా గురువారం ఆకాశ దీపోత్సవాన్ని నిర్వహించారు. అర్చకులు దత్తాద్రి శర్మ, విజయ్‌పాండే, ఆలయ నిర్మాణ దాత పార్శి విఠల్‌పటేల్, కోలల సిద్దాగౌడ్, మహేష్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

కార్తీక ఏకాదశి పూజలు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డిలో కార్తీక మాసం ఏకాదశి పూజలను ఘణంగా నిర్వహించారు. గురువారం కార్తీక ఏకాదశిని పురస్కరించుకుని పట్టణంలోని విఠలేశ్వరుడి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వంగపల్లి నాగభూషణం దంపతులు, భక్తులు ఉన్నారు.

శ్రీసత్యసాయి జయంతి ఉత్సవం



కామారెడ్డి అర్బన్: శ్రీసత్యసాయి సేవా సమతి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం స్థానిక అయ్యప్పనగర్‌లోని సాయి సేవా సదనంలో శ్రీసత్యసాయిబాబా జయంతి ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున నగర సంకీర్తన అనంతరం కేక్ కట్ చేశారు.

సాయి ఆలయంలో స్పీకర్ పూజలు



నస్రుల్లాబాద్ : మండలంలోని నెమ్లి గ్రామంలోని సాయి ఆలయంలో గురువారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. పెర్క శ్రీనివాస్, దివిటి శ్రీనివాస్, కిశోర్‌యాదవ్, ప్రతాప్, భూమేష్, హన్మండ్లు, వీరారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి దోమకొండ జెడ్పీటీసీ



దోమకొండ : ఎన్నికల వేళ అధికార బీఆర్‌ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. దోమకొండ జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్ బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. గురువారం కరీంనగర్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. కామారెడ్డిలో రేవంత్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

యాదవ సంఘం సభ్యులు

భిక్కనూరు: మండలంలోని తిప్పాపూర్‌కు చెందిన యాదవ సంఘం సభ్యులు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి రేవంత్‌రెడ్డి సోదరుడు కిశోర్‌రెడ్డి కండువాలు కప్పి స్వాగతించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, కుంట లింగారెడ్డి, బీంరెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చేరికలు..

బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు..



బీబీపేట : మండలంలోని జనగామకు చెందిన పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ నాయకుడు తిమ్మయ్యగారి వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పలువురు హస్తం గూటికి చేరారు. సింగిల్ విండో డైరెక్టర్ గుట్ట మల్లేశం బీజేపీ నుంచి, శేరిబీబీపేట ఉపసర్పంచ్ దేవయ్య బీఆర్‌ఎస్ నుంచి చేరారు.

గంప సమక్షంలో బీఆర్‌ఎస్‌లో..

దోమకొండ : మండలానికి చెందిన పలువురు నాయకులు గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ మండల కార్యదర్శి దేవరగట్టు జనార్ధన్‌తో మరో పది మంది నాయకులు ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. పార్టీ మండలాధ్యక్షుడు గంద్ర మధుసూదన్‌రావు, కుంచాల శేఖర్ ఉన్నారు.



ముజీబొద్దీన్ సమక్షంలో..



కామారెడ్డి టౌన్ : బీజేపీకి చెందిన నాయకులు గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్, రాష్ట్ర నాయకుడు నిట్టు వేణుగోపాల్‌రావు సమక్షంలో ఏకే బాలాజీ, చంద్రంయాదవ్, ప్రభాకర్, యాదగిరి, సైరాబాను, స్వామి, రమేష్ తదితరులు చేరారు.